# తలపుల తలుపులు

## నవ్య వారపత్రికలో ధారావాహిక వ్యాసాలు



డా|| ఆర్. అనంతపద్మనాభరావు
దూరదర్శన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్)

# తలపుల తలుపులు

## నవ్య వారపత్రికలో ధారావాహిక వ్యాసాలు

**డా॥ ఆర్. అనంత పద్మనాభరావు**

దూరదర్శన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (రిటైర్డు)

హైదరాబాద్.

సెల్ : 98665 86805

**తలపుల తలుపులు**

ప్రథమ ముద్రణ : 2013 ఉగాది

హక్కులు : © రచయితవి

వెల : రూ. 80/-

ప్రతులకు :

**డా॥ ఆర్. అనంతపద్మనాభరావు**

బి 408, సాయికృపా రెసిడెన్సీ,

మోతీనగర్, హైదరాబాద్ - 500 018.

సెల్ : 98665 86805

ప్రతులకు :

- విశాలాంధ్ర ప్రచురణాలయం అన్ని శాఖలు.
- నవోదయ బుక్ హవుస్
  ఆర్య సమాజ్ ఎదురుగా, హైదరాబాద్.
- ఇతర పుస్తక విక్రయ ముఖ్య కేంద్రాలలో

డి.టి.పి. & ముద్రణ :

**అక్షయ గ్రాఫిక్స్**

టి.ఆర్.టి. 304,

విద్యానగర్ కాలనీ, హైదరాబాద్.

సెల్: 9989890588

# ఇందులో ప్రముఖులు


I. 66 వసంతాలు ............ 05

II. సినీ రంగం

1. కొంగర జగ్గయ్య ............ 11
2. హరనాథ్ ............ 15
3. భానుమతి ............ 19
4. ధూళిపాళ ............ 24
5. నాగభూషణం ............ 29
6. మిక్కిలినేని ............ 33
7. జంధ్యాల ............ 36
8. జె.వి. సోమయాజులు ............ 40
9. అల్లురామలింగయ్య............ 45

III. రాజకీయ రంగం

10. పి.వి. నరసింహారావు............ 49
11. బెజవాడ గోపాలరెడ్డి............ 53
12. కాసు బ్రహ్మానందరెడ్డి............ 56
13. జలగం వెంగళరావు ............ 60
14. ఎన్.టి. రామారావు ............ 65
15. మండలి వెంకట కృష్ణారావు ............ 70
16. ప్రజాహిత గవర్నర్లు............ 74

IV. సాహిత్య రంగం

17. పుట్టపర్తి నారాయణాచార్యుల ............ 79
18. డా॥ దాశరథి............ 82
19. ఆరుద్ర ............ 86
20. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి ............ 91
21. కరుణశ్రీ............ 95
22. దువ్వూరి వెంకటరమణ శాస్త్రి............ 99
23. శంకరంబాడి సుందరాచారి ............ 103
24. పులికంటి కృష్ణారెడ్డి ............ 107
25. ముల్క్‌రాజ్ ఆనంద్, అమితావ్ ఘోష్............ 111
26. బిస్మిల్లాఖాన్ ............ 115
27. భువనవిజయం ............ 118
28. పుట్టపర్తి సాయిబాబా ............ 123

# తలుపు వాకిట

43 సంవత్సరాల ఉద్యోగ జీవితానంతరం 2010 జూలైలో హైదరాబాదు మోతీనగర్‌లో స్థిరపడ్డాను. ఒక రోజు నాటక రచయిత యన్. తారక రామారావు ఇంట్లో నవ్యవారపత్రిక ఎడిటర్ జగన్నాధశర్మను కలిశాను. ఆ తర్వాత మార్నింగ్ వాక్స్‌లో తరచు మేమిద్దరం కలిసేవాళ్లం.

నవ్యకు ఏదైనా కొత్త శీర్షికతో మీ అనుభవాలు వ్రాయండి అన్నారు జగన్నాధశర్మ. రెండు, మూడు నెలల మేధోమధనం తర్వాత 'తలపుల తలుపులు' శీర్షిక ఖరారయింది. 2011 ఏప్రిల్ 13న మా తెలుగు తల్లికి మల్లెపూదండ రచయిత శంకరంబాడి సుందరాచారితో నా తలపులు పాఠకులతో ప్రారంభించాను. అలా 6 నెలలు వారం వారం ఏదో ఒక వ్యక్తిని పరిచయం చేశాను. 28 మంది ప్రముఖులతో నా పరిచయాలు, సన్నివేశాలు గుదిగ్రుచ్చాను. వ్యాసం క్రింద నా ఫోన్ నెంబరు కూడా ఇవ్వడం వల్ల చాలా మంది పాఠకులు నాతో ముఖాముఖీ మాట్లాడి అభినందించారు.

ఈ తలపులకు ఒక నియమం పెట్టుకొన్నాను. 30 సంవత్సరాల నా ఆకాశవాణి జీవితంలో నాకు తారసపడ్డ సినీ రాజకీయ సాహిత్య ప్రముఖులను గూర్చి మాత్రమే వ్రాశాను. సజీవులైన వారిని ముట్టుకోలేదు. వారితో నా ఫోటోలు కూడా ప్రచురించాము. ఈ గ్రంథంలో ఫోటోలు చేర్చలేదు.

కడప, విజయవాడ, అనంతపురం, ఢిల్లీ కేంద్రాలలో నేను ఎందరినో కలుసుకొన్నాను. ఇంటర్వ్యూలు చేశాం. ఒక్కొక్కరితో ఒక్కొక్క అనుభవం. చాలా మందికి తెలియని విషయాలు నేను సేకరించాను. వాటిని నవ్యవారపత్రికలో ప్రచురించిన ఎడిటర్ ఎ.యస్. జగన్నాధశర్మకు, ఈ శీర్షికను ప్రోత్సహించిన మేనేజింగ్ డైరెక్టర్ **వేమూరి రాధాకృష్ణ**గారికి నమస్సుమాంజలి.

ఆ తలపుల తలుపు వాకిట నిలబడి ఒక్కసారి లోపలికి చూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది. మధుర సన్నివేశాలివి. సమధుర జ్ఞాపకాలు. గ్రంధరూపంలో వాటిని మీతో ముచ్చటగా పంచుకోవడం ఆనందదాయకం.

హైదరాబాద్ — **ఆర్. అనంత పద్మనాభరావు**

11 ఏప్రిల్ 2013 ఉగాది — సెల్: 9866586805

# సినీ ప్రముఖులు

## బహుముఖ ప్రజ్ఞాశాలి కొంగర జగ్గయ్య

**కళాప్రపూర్ణ, కళావాచస్పతి, బహుముఖ ప్రజ్ఞాశాలి కొంగర జగ్గయ్య గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే! కొద్దికాలం ఉపాధ్యాయుడిగా, మరి కొంత కాలం ఆల్ఇండియా రేడియోలో న్యూస్ రీడర్‌గా, ఆపైన నటుడిగా, పత్రికా సంపాదకుడిగా, పార్లమెంటు సభ్యుడిగా, అనువాదకుడిగా ఇలా విభిన్న రంగాలలో తనదైన ప్రత్యేక ముద్ర వేసిన జగ్గయ్య పేరు తెలుగింట సుపరిచితమే!**

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రేక్షకులతో సందడిగా ఉంది. ఆకాశవాణి విజయవాడ కేంద్రం తన 47వ వార్షికోత్సవం వైభవంగా జరుపుకుంటోంది. వేదిక మీది నుంచి డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావు, ఎన్.సి. హెచ్.కృష్ణమాచార్యులు, అన్నవరపు రామస్వామి, దండమూడి రామమోహనరావు ఆకాశవాణితో తమ అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకొన్నారు. చివరగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యక్తి 'కంచుకంఠం' జనాలను బాగా ఆకర్షించింది. అది ఎవరో కాదు– "ఆకాశవాణి, తెలుగులో వార్తలు చదువుతోంది కొంగర జగ్గయ్య" – అని అప్పటకి యాభై ఏళ్ళ క్రితం ఆంధ్ర శ్రోతల్ని ఉర్రూతలూగించిన కొంగర జగ్గయ్య.

ఈతరం యువకులకు జగ్గయ్య సినీ నటులుగా తెలుసు. సినీ నాయకుడుగా,విలన్‌గా వందలాది సినిమాలలో సెభాష్ అనిపించుకొన్న జగ్గయ్య, 1947 ప్రాంతాలలో ఢిల్లీ ఆకాశవాణి కేంద్రం నుండి తెలుగులో వార్తలు ఓ సంవత్సర కాలం చదివారు. ప్రసిద్ధ సినీకవి శ్రీశ్రీ కూడా తెలుగు వార్తా విభాగంలో పనిచేశారు.

ఆరోజు సభలో జగ్గయ్య పాల్గొనడం ఒక హైలైట్. నేను 1995–97 మధ్య విజయవాడ ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్‌గా ఉన్నాను. 1948 డిసెంబరు 1న ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రారంభమైంది. 47వ వార్షికోత్సవాన్ని 1995లో జరుపుకొంటూ

ముఖ్య అతిథిగా ఎవర్ని పిలుద్దామా? అనే విచికిత్స వచ్చింది. జగ్గయ్యగారిని ఫోన్లో సంప్రదించాను. ఆయన వెంటనే అంగీకరించలేదు. 'పాత వాళ్ళం. మమ్మల్ని వదిలివెయ్యండి' అన్నారు. మూడు రోజుల తర్వాత మళ్ళీ కదిలించాను.

"గుంటూరులో మా అల్లుడు, అమ్మాయి ఉన్నారు. వెళ్ళాలనుకొంటున్నాను. విజయవాడ వచ్చి మర్నాడు గుంటూరు (గుంటూరులో వారి అల్లుడు ప్రసిద్ధ చర్మవ్యాధి నిపుణులు) వెళ్తాను లెండి" అని ఒప్పుకొని వచ్చారు. తన ప్రసంగంలో స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో తాను ఢిల్లీకి ఉద్యోగరీత్యా వెళ్ళడం గూర్చి వివరంగా చెప్పారు. "ఢిల్లీలో నేను రైలులో దిగగానే నగరమంతా మతపరమైన గొడవలతో రక్తసిక్తంగా ఉంది. ఉద్యోగం కొత్త. నగరం కొత్త. తెలుగువాళ్ళు కొద్దిమందే. ఉద్యోగం–వార్తలు చదవడం. ఆంధ్రదేశం నుండి ఫోన్ చేసి అందరూ బాగా చదువుతున్నారని అభినందించేవారు. విజయవాడ కేంద్రం మొదటి నుండి సాంస్కృతిక వాతావరణాన్ని ప్రోత్సహించింది." – ఇలా సాగింది ఆయన ప్రసంగం.

ఆయన విజయవాడ పి.డబ్ల్యుడి గెస్ట్‌హౌస్‌లో దిగారు. ఆ మధ్యాహ్నం మా ఇంట్లో అతిధ్యం స్వీకరించారు. భోజనంలో వడలు వడ్డించింది మా ఆవిడ. "వద్దమ్మా! నేను వడలు తినడం చిన్నప్పుడే మానేశాను" అన్నారాయన. "నూనె ఉంటుందనా?" అంది మా ఆవిడ. "కాదు చిన్నతనంలో మా అమ్మగారు సంస్కృతంలో నైషధకావ్యం వ్రాసిన శ్రీహర్షుని కథ చెప్పేది. నైషధం విద్వదౌషధం అన్నారు. శ్రీహర్షుని వాళ్ళ అమ్మగారు ఆయన పాండిత్యాన్ని ఎన్నో పాళ్ళు తగ్గించడానికి మినపవడలు పెట్టేదట. మినప వడలు తింటే బుద్ధి మాంద్యం వస్తుందని చిన్నతనంలో ఎందుకో నా మనసులో పడిపోయింది" అన్నారు.

ఆ సాయంకాలం ఠంచన్‌గా ఆరు గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం చేరుకొన్నారు. (1995 డిసెంబర్ 1న). సభ ప్రారంభమై ఓ గంటలో ముగిసింది. మీటింగు అయిన అరగంటకు ఓ దుర్వార్త తెలిసింది.

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగంటి సుబ్బరామిరెడ్డిని ఎవరో దుండగులు వారి ఇంట్లోనే హతమార్చారు.

వేదిక మీది నుండి దిగి వచ్చిన జగ్గయ్యకు ఆ విషయం చెప్పాను. ఆయన చాలా సేపు దిగాలుగా ఉండిపోయారు.

హాలు లోంచి బయటకు వచ్చి తనతో కార్లో నన్ను కూడా రమ్మన్నారు.

బరువెక్కిన గుండెతో ఆయన ఇలా అన్నారు:

"ఒంగోలుకు నాకు అనుబంధం ఉంది. నేను 1967-71 మధ్యకాలంలో పార్లమెంట్ మెంబర్‌గా ఎన్నికయ్యాను. 1991లో సుబ్బరామిరెడ్డి సభ్యులయ్యారు. ప్రస్తుతం వారే కొనసాగుతున్నారు.

ఆ మాటలు చెబుతున్నప్పుడు ఆయన కంఠం రుద్ధమైంది.

తన కంచుకంఠంతో తెలుగు ప్రేక్షకుల్ని ఉర్రూతలూపిన కొంగర జగ్గయ్య గుంటూరు జిల్లా తెనాలికి సమీపంలోని మోరంపూడిలో 1928లో డిసెంబరు 31 జన్మించారు. ఆయన కొద్ది రోజులు స్కూల్ టీచర్‌గా కూడా పనిచేశారు. అప్పుడు జమున విద్యార్థిని.

ఆయన 11వ యేట హిందీ చిత్రం 'లవ'లో నటించారు. కొంత కాలం 'దేశాభిమాని' పత్రికలో పనిచేశారు. ఆంధ్ర రిపబ్లికన్ వార పత్రికకు ఎడిటర్‌గా ఉన్నారు. అడవిబాపిరాజు వద్ద పెయింటింగ్ నేర్చుకొన్నారు. మంచి పెయింటర్.

త్రిపురనేని గోపీచంద్ తీసిన 'ప్రియురాలి'లో తొలిసారి వేషం లభించింది. అర్ధాంగి, బంగారు పాప ఆయనకు బాగా పేరు తెచ్చాయి. నాయకుడుగా, విలన్‌గా ఆయనకు ఆయనే సాటి.

వంద సినిమాలకు పైగా ఆయన డబ్బింగ్ చెప్పారు.

బి. నాగిరెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం కోసం తయారు చేసిన శ్రీవేంకటేశ్వర వైభవం చిత్రానికి జగ్గయ్య "వాయిస్" ఇచ్చారు.

రిచర్డ్ అటెంబరో జురాసిక్ పార్క్ సినిమాలో జగ్గయ్య కంఠం విలక్షణంగా వినిపిస్తుంది.

కాంగ్రెసు పార్టీలోని సోషలిస్టు గ్రూప్‌లో ఉన్న జగ్గయ్య కొంతకాలం జయప్రకాష్ నారాయణ ప్రజా సోషలిస్టు పార్టీలో చేరారు. నెహ్రూ పిలుపు మేరకు 1956లో జగ్గయ్య కాంగ్రెసులో చేరారు.

1967లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. నాలుగేళ్ళకు 1971లో పార్లమెంట్ రద్దయింది.

పార్లమెంటులో ఆయన తన గళాన్ని విప్పి ఎన్నో విషయాలు ప్రస్తావించారు. సినిమా రంగం నుంచి ఎన్నికల్లో గెలిచిన తొలి పార్లమెంటు సభ్యుడాయన – అని వికీపీడియా చెబుతోంది.

జగ్గయ్య తర్వాత పలువురు తెలుగు సినీ నటీనటులు లోక్‌సభలోను, రాజ్యసభలోను సభ్యులుగా ఎంపికయ్యారు. నటీమణుల్లో జమున, జయప్రద, శారద, విజయశాంతి, నటులలో కృష్ణ, కృష్ణంరాజు, దాసరినారాయణరావు, రావుగోపాలరావు, కైకాల సత్యనారాయణ ప్రముఖులు. కృష్ణంరాజు, దాసరి కేంద్రంలో మంత్రులుగా వ్యవహరించారు. జగ్గయ్య ఈ రీతిగా రాజకీయ ప్రవేశానికి నాంది పలికారు.

ఆయన రచయిత. రవీంద్రుని గీతాంజలి–'రవీంద్రగీత' అని 'బలిదాన్' నాటికకు 'బలిదానం' అని అనువాదాలు చేశారు. భారత ప్రభుత్వం పద్మవిభూషణ్‌తో, తెలుగు విశ్వవిద్యాలయం డి.లిట్ పట్టాతో, ఆంధ్రవిశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదులతో ఆయనను సత్కరించాయి.

'కళావాచస్పతి' అయిన జగ్గయ్యకు 'పదండి ముందుకు' చలన చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ చిత్ర అవార్డు లభించింది. 200కు పైగా చిత్రాలలో నటించారు.

మృదుస్వభావి అయన జగ్గయ్య 2004 మార్చి 5న కన్నుమూశారు. లక్షలాది మంది తెలుగు ప్రేక్షక హృదయాలలో ఆయనకు శాశ్వత స్థానం ఉంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1788**

* * *